స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

హైదరాబాద్‌లోనే డెంగ్యూ వ్యాక్సిన్ తయారీ

- ఏటా 5 కోట్ల డోసులు.. 'బయోలాజికల్ ఈ'తో తకెడా ఫార్మా జట్టు

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 121 | శనివారం, సెప్టెంబర్ 19, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 121 | SATURDAY, SEPTEMBER 19, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## 15 రోజుల్లో హ్యామ్ రోడ్ల పనులు

- జీరో అవర్‌లో ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో హ్యామ్ పద్ధతిలో చేపట్టనున్న రహదారి పనులకు సంబంధించి లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్ఓఏ) జారీ చేసి, ఒప్పంద ప్రక్రియను కూడా పూర్తిచేసినట్లు రాష్ట్ర రోడ్లు, మిగతా 2లో..

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

- రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.35,839 కోట్లు జమ చేశాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య): రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో మిగతా 2లో..

## బీసీ ఉపకులాల లెక్కింపునకు ప్రత్యేక కాలం ఉండాలి

- కుల గణనలో ఉపకులాలను చేర్చాలి: కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనాభా గణనలో బీసీ కులాలతో పాటు ఉపకులాల వివరాలను కూడా ప్రత్యేకంగా నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత మిగతా 2లో..

# దానంపై అనర్హత వేటు

- ఖైరతాబాద్ ఎంఎల్ఏకు షాక్ ఇచ్చిన హైకోర్టు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ
- 2024 ఏప్రిల్ 23 నుంచే తను ఎమ్మెల్యే కాదు
- ఏలేటి, కౌశిక్ పిటిషన్లపై హైకోర్టు తీర్పు
- దానం పార్టీ మారలేదన్న స్పీకర్ తీర్పు కొట్టివేత
- ఖైరతాబాద్ ఖాళీని నోటిఫై చేయడానికి వీలుగా
- తీర్పు కాపీ స్పీకర్‌కు, ఈసీకి పంపాలని ఆదేశాలు
- దానం నాగేందర్ అసెంబ్లీలో విధుల్లో ఉన్నారు
- తీర్పుపై అప్పీల్‌కు కాస్త సమయం ఇవ్వండి
- అప్పటిదాకా తీర్పు అమలును నిలిపేయండి
- దానం లాయర్ల విజ్ఞప్తి.. తోసిపుచ్చిన హైకోర్టు
- తీర్పు కాపీ రాగానే ఈసీకి వాట్సాప్: సీఈవో

హైదరాబాద్, సెప్టెంబరు 18 (వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది, కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు శుక్రవారం హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీలో చేరడంతోపాటు కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు నిరూపితం కావడంతో దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన 23 ఏప్రిల్ 2024 నుంచి ఆయన అనర్హత అమలులోకి వస్తుందని హైకోర్టు ప్రకటించింది. 'దానం నాగేందర్ పార్టీ మారలేదు' అంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ (పదో షెడ్యూల్ ట్రిబ్యునల్) ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కు పూర్తి విరుద్ధంగా ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు స్పీకర్ తీర్పును కొట్టేస్తున్నట్లు ప్రకటించింది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను అనుమతిస్తూ తుది తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయిందని నోటిఫై చేయడానికి వీలుగా ఈ తీర్పు కాపీని భారత ఎన్నికల సంఘానికి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు పంపించాలని చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తీర్పు వెలువడిన వెంటనే దానం నాగేందర్ తరఫు సీనియర్ న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ, దానం నాగేందర్ ప్రస్తుతం అసెంబ్లీ విధుల్లో ఉన్నారని, అప్పీల్‌కు వెళ్లడానికి తగిన సమయం ఇవ్వాలని కోరారు. అప్పీల్‌కు వెళ్లే వరకు ప్రస్తుత తీర్పు అమలును నిలుపుదల చేయాలని కోరారు. వారి అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. తీర్పు బుధవారం రోజే వెలువడాల్సి ఉన్నప్పటికీ మిగతా 2లో..



## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా

- సుప్రీంకు వెళ్లడంపై ఆలోచించలేదు
- ప్రజాతీర్పుకే ప్రాధాన్యమిస్తా
- మళ్లీ ఎన్నికల్లో కొట్లాడుతా.. గెలిచి తీరుతా
- పోరాటాలు చేయడం నాకేమీ కొత్త కాదు: దానం నాగేందర్

హైదరాబాద్, సెప్టెంబరు 18 (వార్త వేదిక సూర్య): రాజకీయాల్లో పోరాటాలు, యుద్ధాలు చేయడం తనకు కొత్తేమీ కాదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజల్లోకి వెళ్లి విజయం సాధిస్తానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. తనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు వెలువరించిన తీర్పుపై శుక్రవారం బంజారాహిల్స్‌లోని నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నానని చెప్పారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల బరిలో తలపడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో..



# తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లు

- కేటాయించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కోరిన సీఎం రేవంత్
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సహకరించాలనీ విజ్ఞప్తి
- ప్రపంచం చూపు.. హైదరాబాద్ వైపు
- పెట్టుబడులు, విద్య, నైపుణ్యాలు, ఆవిష్కరణలకు కేంద్రంగా నగరం
- 'వర్సిటీ'లతో చర్చలు సక్సెస్: సీఎం

హైదరాబాద్, సెప్టెంబరు 18 (వార్త వేదిక సూర్య): తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయన్ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో పాటు కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్రమంత్రికి సీఎం వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్తు వినియోగం పెరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రిని సీఎం కోరగా.. కేంద్రం 2 లక్షల ఇళ్లు కేటాయించింది. దీనికి తాజాగా కృతజ్ఞతలు తెలిపిన సీఎం.. డిమాండ్ మేరకు మిగతా ఇళ్లనూ కేటాయించాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక ఎన్నారై కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌ను ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. అసెంబ్లీలోని చాంబర్‌లో సీఎంను కలిసిన అద్దంకి దయాకర్, ఝాన్సీరెడ్డిలు ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ పౌరుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి మిగతా 2లో..





## గోదావరి పుష్కరాలకు 1,568 బస్సులు

- భక్తుల రవాణా కోసం ఆర్టీసీ ముందస్తు కార్యాచరణ ప్రణాళిక
- 14 బస్‌స్టేషన్ల అభివృద్ధికి రూ.130 కోట్లు: మంత్రి పొన్నం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య): గోదావరి పుష్కరాలు–2027 ఏర్పాట్లపై అసెంబ్లీ కమిటీ హాల్–1లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లూరి మిగతా 2లో..

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు చర్యలు

- ఉన్న నీటినే పొదుపుగా వాడుకోక తప్పదు
- ఈ ఏడాది సాగు 18శాతం తగ్గింది
- విద్యుత్తు డిమాండ్‌ను ఎదుర్కొంటాం
- 'ఉపాధి' కోసం కేంద్రం నిధులివ్వాలి: భట్టి
- బీఆర్ఎస్ వైఫల్యంతోనే నీటి సంక్షోభం: మంత్రి ఉత్తమ్
- తుమ్మిడిహెట్టి సాధనకు కేంద్రంపై ఒత్తిడి
- తేవాలని బీజేపీ నాయకులకు పిలుపు
- ప్రతి ఫ్యామిలీపై ఎల్‌నినో ఎఫెక్ట్: సీతక్క

హైదరాబాద్, సెప్టెంబరు 18 (వార్త వేదిక సూర్య): ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాబోయే 11-12 నెలలపాటు తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, గ్రామీణ ఉపాధిని అనుసంధానిస్తూ 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రారంభించామని వివరించారు. అందులో భాగంగా 24 లక్షల ఇంకుడు గుంతలు, 50వేల వ్యవసాయ కుంటలు, 12వేల పర్క్యులేషన్ ట్యాంకులు, 12వేల బోరు బావుల నిర్మాణాలను చేపట్టాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. శుక్రవారం శాసనసభలో ఎల్‌నినో అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చకు భట్టి సమాధానం ఇచ్చారు. తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం గణనీయంగా ఉందని.. వర్షపాతం



లోటు, జలాశయాల్లోకి నీటి ప్రవాహం తగ్గడం, వ్యవసాయంపై ఒత్తిడి, విద్యుత్తు డిమాండ్ పెరుగుదల నమోదయ్యాయని తెలిపారు. ఈసారి జూన్‌లో 12 శాతం, జూలైలో ఒక శాతం, ఆగస్టులో ఏకంగా 38 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసారి వానాకాలం సాగువిస్తీర్ణం 123.74 లక్షల ఎకరాలకు చేరిందని.. గత ఏడాది 139.29 లక్షల ఎకరాలతో పోల్చితే 18 శాతం తగ్గిందని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులతో ఉన్న నీటినే పొదుపుగా వినియోగించేలా చర్యలు చేపట్టామన్నారు. వానల్లేక జలవిద్యుత్తు ఉత్పత్తి కూడా పడిపోయిందని వివరించారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెంచుతూ, థర్మల్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి ప్రయత్నిస్తున్నామని వివరించారు. కరువు పరిస్థితులు ఉన్న సంవత్సరాల్లో ఉపాధి హామీ పథకానికి కేంద్రం మరింతగా నిధులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

### రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తాం: ఉత్తమ్

వర్షాభావం ఎంతటి పరీక్ష పెట్టినా రైతాంగానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని, ఆకాశం కరుణించకపోయినా అన్నదాత ఆశలు ఎండిపోనివ్వబోమని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాసనసభలో మిగతా 2లో..



## 22–ఏ సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ

2లో..

- ఎల్‌బీనగర్‌లో 9,700 ప్లాట్ల క్రమబద్ధీకరణకు చర్యలు
- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక: మంత్రి పొంగులేటి

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 121 : శనివారం 19 సెప్టెంబర్, 2026

# దానంపై అనర్హత వేటు

(మొదటి పేజీ తరువాయి)

తీర్పు కాపీ సిద్ధం కాకపోవడంతో శుక్రవారం వెలు వడింది. పార్టీ ఫిరాయించిన దానం నాగేందర్ (ఖైర తాబాద్) సహా కడియం శ్రీహరి(స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్ రావు(భద్రాచలం), సంజయ్‌కుమార్ (జగిత్యాల్), అరికపూడి గాంధీ (శేరిలింగంపల్లి), టీ ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్), బీ కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల్), కాలే యాదయ్య (చేవెళ్ల), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)లపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎ స్ ఎమ్మెల్యేలు స్పీకర్ వద్ద అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాల ని బీజేపీ సైతం స్పీకర్ వద్ద అనర్హత పిటిషన్ దాఖలు చేసింది. స్పీకర్ తాత్సారం చేస్తుండటంతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అనర్హత పిటిషన్లపై వెంటనే విచారణ చేపట్టి తీర్పు ఇవ్వాలని స్పీకర్(పదో షె డ్యూల్ ట్రిబ్యునల్)కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచే సింది. దీంతో స్పీకర్ పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ చేపట్టి, వారెవరూ పార్టీ మారలేదని తీర్పు ప్రకటించారు. ఈ తీర్పుపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మళ్లీ రావడంతో ఆయనను వదిలేసి మిగితా తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీజేపీ సైతం హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. దీంతో దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో రెండు పిటిషన్లు నమోదయ్యాయి. తొలుత దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిగింది. బీజేపీ తరఫున సీనియర్ న్యాయవాది వివేక్‌రెడ్డి, అవనీశ్, బీఆర్‌ఎస్ తరఫున న్యాయవాదులు గండ్రమోహన్‌రావు, ఎస్.సంతోష్‌కుమార్, దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాదులు ఏ వెంకటేశ్, గౌరవ్ అగర్వాల్ విస్తృతంగా వాదించారు. ఆగస్టు 21న తీర్పు రిజర్వు చేసిన చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. అసెంబ్లీ విధులు కొనసాగుతుండగానే ఈ తీర్పు వెలువడటం గమనార్హం. తర్వాత దశలో మిగతా ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు సంబంధించిన అనర్హత పిటిషన్లపై విచారణ జరగనుంది.

హైకోర్టు ఉత్తర్వు కాపీ ఇంకా తమకు అందలేదని, తమకు చేరిన వెంటనే హైకోర్టు మార్గదర్శకాల ఆధారంగా భారత ఎన్నికల సంఘానికి నివేదిక పంపాల్సి ఉంటుందని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తీర్పు కాపీ అందగానే తమ నోట్ జత చేసి భారత ఎన్నికల సంఘానికి వాట్సాప్ ద్వారా సమాచారం పంపుతామని చెప్పారు. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)

"యుద్ధాలు చేస్తూనే ఇక్కడిదాకా వచ్చా.. పోరాటం అలవాటే... మళ్లీ ఎన్నికల్లో కొట్లాడతా.. గెలిచి తీరుతా" అని ఆయన పేర్కొన్నారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దానిపై ఇంకా ఏమీ ఆలోచించలేదని చెప్పారు. ఎన్నికల బరిలో దిగి ప్రజాతీర్పు కోరడానికే తాను ప్రాధాన్యమిస్తున్నట్టు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున పోటీ చేయబోతున్నారన్న మీడియా ప్రశ్నకు ఆయన సమాధానం ఇవ్వలేదు.

# 'ఎల్‌నినో'ను ఎదుర్కొనేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ప్రస్తుత నీటి సంక్షోభం వెనుక ప్రకృతి ప్రతికూలతతో పాటు పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సాగునీటి రంగానికి జరిగిన అన్యాయం, అసంపూర్ణ పథకాలు, లోపభూయిష్ఠ నిర్మాణాలు కారణమని మండిపడ్డారు. రాష్ట్రంలోని చెరువుల్లో 40 శాతం చెరువులు పావువంతు మాత్రమే నిండాయని తెలిపారు. మిషన్ భగీరథ, తాగునీరు, వేసవి అవసరాలకు నీటిని భద్రపరిచిన తరువాతే మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తామని.. ఇందుకోసం ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి బడ్జెట్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి కేంద్రం చొరవ తీసుకునేలా రాష్ట్ర బీజేపీ నేతలు ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకరించాలని.. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర ప్రతినిధుల బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి కృషి చే యాలన్నారు. ఇక బీజేపీ నాయకులు ఓట్ల కోసం జైశ్రీరాం నినాదాలు చేస్తారని.. వానల కోసం, ప్రజల అవసరాల కోసం పూజలు చేయరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విమర్శించారు. ఎల్‌నినో కేవలం తెలంగాణ సమస్య కాదని, ప్ర పంచవ్యాప్తంగా ఈ సమస్య ఉందని.. ప్రతి కుటుంబంపై దీని ప్రభావం ఉందని మంత్రి సీతక్క చెప్పా రు. సింగూరు జలాశయంలో 75 రోజులకు సరిపడే జలాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. 4 జిల్లాలు, 2,395 గ్రామాలు, 19 పట్టణ ప్రాంతాలు సింగూరు జలాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. అందువల్ల తాగునీటి అవసరాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు, ఉపాధి పనులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

### పరిష్కార మార్గాలు చెప్పండి: ఏలేటి

మంత్రులు ఎల్‌నినోపై ఉపోద్ఘాతాలు ఇస్తే ప్రజలకు ఉపయోగం లేదని.. ఆ ప్రభావం నుంచి బయటపడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. పరిష్కారాల గురించి మాట్లాడకుండా ఎల్‌నినో చరిత్ర చెబితే ఉపయోగం ఏమిటని నిలదీశారు 27 మందితో నిపుణుల కమిటీ వేసి, ఆ కమిటీ సిఫార్సులతో రూ.802 కోట్లు కేటాయించామని చెబుతున్న ప్రభుత్వం.. ఆ నిధులను ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. వానల్లేక చాలా మంది రైతులు బోరుబావులపై ఆధారపడి సాగు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రభుత్వమేమో కరెంటు కోతలు పెడుతోందని విమర్శించారు. సీఎం సొంత ఊరిలోనే రైతులు ధర్నాలు చేస్తున్నారంటే పరిస్థితిని ఎలా ఉందో అర్థమవుతోందన్నారు.

## గోదావరి పుష్కరాలకు 1,568 బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. దేవాదాయ, రోడ్లు–భవనాలు తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పుష్కరాల సన్నద్ధత, ఘాట్ల నిర్మాణం, రవాణా, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా రోజుకు 1,568 బస్సులను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఈ బస్సులు రోజుకు సుమారు 6,740 రౌండ్ ట్రిప్పులు నిర్వహించడంతోపాటు దాదాపు 4,74,293 మంది భక్తులను తరలించేలా ప్రణాళిక రూపొందించారు. కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పుష్కర ఘాట్లకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నారు. ప్రత్యేక సేవల నిర్వహణకు సుమారు 35 డిపోలను వినియోగించనున్నారు. కరీంనగర్ రీజియన్‌లోని 10 డిపోలు, నిజామాబాద్ రీజియన్‌లోని ఆరు, ఆదిలాబాద్ రీజియన్‌లోని నాలుగు, వరంగల్ రీజియన్‌లోని ఎనిమిది, ఖమ్మం రీజియన్‌లోని ఏడు డిపోలను ఇందుకోసం వినియోగించనున్నట్లు కార్యాచరణ ప్రణాళికలో పేర్కొన్నారు.

### ఘాట్ల వద్ద తాత్కాలిక బస్ టెర్మినల్స్

భక్తుల రద్దీకి అనుగుణంగా ముఖ్యమైన పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక బస్ టెర్మినల్స్, బస్ పాయింట్లు, ప్రయాణికులు వేచి ఉండే ప్రదేశాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పోచంపాడు, కందకుర్తి, దోంచంద, తడిబొల్లి, కాళేశ్వరం తదితర ప్రాంతాల్లో తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నారు. వీటి కోసం సుమారు రూ.7.60 కోట్ల వ్యయం అంచనా వేశారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, బెంచీలు, కూర్చునే సదుపాయాలు, విద్యుత్ దీపాలు, ఎత్తైన దీపస్తంభాలు, ప్రజా ప్రకటన వ్యవస్థ, తాత్కాలిక షెల్టర్లు, టెంట్లు ఏర్పాటు చేయనున్నారు. బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ప్రత్యేక బస్ పాయింట్ల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించనున్నారు. పుష్కరాల సందర్భంగా 14 బస్‌స్టేషన్ల ఆధునీకరణ, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయగా, ఇందుకు సుమారు రూ.130 కోట్ల వ్యయం అంచనా వేశారు. ధర్మపురి, గోదావరిఖని, నిజామాబాద్, నవీపేట్, రంజని, కొత్తగూడెం, భద్రాచలం, చెన్నూరు, లక్సెట్టిపేట, బాసర, కాళేశ్వరం, మంథని, మంచిర్యాల బస్‌స్టేషన్లను అభివృద్ధి చేయాలని ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్టీసీ సేవలను నిర్వహించనున్నారు. లక్షలాది మంది భక్తులకు సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించడమే కార్యాచరణ ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు.

# 22–ఏ సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో 22–ఏకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం శాసనసభలో ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా జీఓఆర్‌టీ నంబర్ 564 జారీ చేసినట్లు తెలిపారు. సీసీఎల్‌ఏ డీఎస్ లోకేశ్‌కుమార్ చైర్మన్‌గా, న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా కమిటీ ఏర్పాటైనట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 118 జీవో ప్రకారం 9,700 ప్లాట్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన మెమోను జారీ చేశామని, సెప్టెంబర్ 19 నుంచి ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న యజమానులు 118 జీవో ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. సింగరేణి ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు గతంలో జారీ చేసిన జీవో 76ను అనుసరించి చర్యలు చేపడతామని తెలిపారు. శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, జీహెచ్‌ఎంసీ అనుమతులతో లేఅవుట్లు వేసినప్పటికీ రెవెన్యూ రికార్డుల్లో 22–ఏ కింద ఉన్న ప్రాంతాలను ఆ జాబితా నుంచి తొలగించే అంశంపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. ముఖ్యమంత్రి శాసనసభలో ప్రస్తావించిన 10–12 అంశాలపై నెల రోజుల్లోనే నిర్ణయాలు తీసుకుని 22–ఏ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పిస్తామని తెలిపారు.

### ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. శాసనసభలో ఎల్‌నినోపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ.. రైతులు, తాగునీరు, పశుసంపద, విద్యుత్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 10 వరకు నమోదైన వివరాల ప్రకారం రాష్ట్రంలోని 17 జిల్లాల్లో సాధారణం కంటే 21 నుంచి 46 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందని మంత్రి తెలిపారు. యాదాద్రి భువనగిరిలో 21 శాతం, హైదరాబాద్‌లో 22 శాతం, మెదక్‌లో 23 శాతం, వికారాబాద్‌లో 26 శాతం, మేడ్చల్–మల్కాజిగిరిలో 28 శాతం, జనగామలో 30 శాతం వర్షపాతం లోటు నమోదైనట్లు వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 46 శాతం లోటు ఉన్నట్లు పేర్కొన్నారు. కొన్ని మండలాల్లో ఒకేసారి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఒక నెలలో కురవాల్సిన వర్షం ఒక్క గంటలో కురిస్తే రికార్డుల్లో వర్షపాతం నమోదైనప్పటికీ ఆ నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేమని మంత్రి వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారని తెలిపారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు ఎలాంటి పంటలు సాగు చేయాలి, అందుబాటులో ఉన్న నీటిని ఎలా వినియోగించుకోవాలనే అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో మండలాలు, ప్రధాన గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. జూలై 17న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్ పరిణామాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. కేబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు సమీక్షలు నిర్వహించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నష్టనివారణ చర్యలు చేపట్టారని వివరించారు.

## హైదరాబాద్‌లోనే డెంగ్యూ వ్యాక్సిన్ తయారీ

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య):

వ్యాక్సిన్ల తయారీకి కీలక కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో మరో వ్యాక్సిన్ తయారు కానుంది. జపాన్ ఫార్మా దిగ్గజం తకేడా ఫార్మా అభివృద్ధి చేసిన 'క్యుడెంగా' అనే డెంగ్యూ వ్యాక్సిన్‌ను హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్–ఈ (బీఈ) తయారు చేయనుంది. ఇందుకోసం రెండు కంపెనీల మధ్య 2024లోనే లైసెన్సింగ్ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కింద ఏటా 5 కోట్ల డోసుల డెంగ్యూ వ్యాక్సిన్‌ను తయారు చేసేందుకు బీఈ ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. 2029 నాటికి ఈ పూర్తి ఉత్పత్తి సామర్థ్యం అందుబాటులోకి రానుంది. అప్పటి వరకు భారత మార్కెట్ కోసం తకేడా ఫార్మా.. జర్మనీలోని తన ప్లాంట్ నుంచి 5 కోట్ల డోసుల వ్యాక్సిన్‌ను దిగుమతి చేసుకుని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ద్వారా పంపిణీ చేయనుంది. ఉష్ణమండల దేశాల్లో డెంగ్యూ దోమల బెడద ఎక్కువ. దీంతో బీఈ తయారు చేసే క్యుడెంగా వ్యాక్సిన్‌ను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలని తకేడా భావిస్తోంది. దీనికి తోడు డాక్టర్ రెడ్డీస్ ద్వారా ప్రైవేటుగా మార్కెట్ చేసే ఈ వ్యాక్సిన్‌ను తకేడా ఫార్మా.. సార్వత్రిక టీకా కార్యక్రమం కింద ప్రభుత్వానికీ సరఫరా చేయనుంది. దీంతో బీఈ ఉత్పత్తి చేసే క్యుడెంగా వ్యాక్సిన్ భారత అవసరాలకే సరిపోతుందని భావిస్తున్నారు. 2027 ప్రథమార్థంలో ఈ టీకా మన మార్కెట్‌లో విడుదలయ్యే అవకాశం ఉంది. 4 సంవత్సరాల పిల్లల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ దీన్ని రెండు డోసులుగా (ఒక్కొక్క డోసూ 0.5 మిల్లీలీటర్ల చొప్పున) ఇస్తారు. మొదటి డోసు తీసుకున్న3 నెలల తర్వాత రెండో డోసు తీసుకోవాల్సి ఉంటుంది.

## తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నారై కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. విదేశాల్లో ఉంటూ తెలంగాణ పురోభివృద్ధికి సహకరిస్తున్న ఎన్నారైలు.. ఈ రాష్ట్రంలో వారి ఆస్తులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించునే విషయంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని సీఎం దృష్టికి తెచ్చారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో తక్షణ మార్గదర్శకత్వం, సమన్వయం అందించడం, విదేశీ తెలంగాణ సంస్థలకు–రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు మధ్య బలమైన అనుసంధానాన్ని ఏర్పాటు చేయడం ఇందులో భాగమని పేర్కొన్నారు.

### ఎల్‌నినో ప్రభావంపై చర్చ

సమావేశంలో రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. వర్షాలు తగ్గిపోవడంతో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించిందని వివరించారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పంట మార్పిడిని ప్రోత్సహించేందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. సన్నవడ్ల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు.

### 250 ఎకరాల్లో పండ్లు, కూరగాయల మార్కెట్

రాష్ట్రంలో 250 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు పంట మార్పిడిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.

## 15 రోజుల్లో హ్యామ్ రోడ్ల పనులు

(మొదటి పేజీ తరువాయి)

భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. వర్షాకాలం కారణంగా పనులు ప్రారంభించలేకపోయామని, రానున్న 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ఆర్‌బీఐ, హడ్కో రుణాలు తీసుకున్నామని, రాష్ట్రవ్యాప్తంగా రహదారి పనులన్నింటినీ ప్రారంభించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. దోతిగూడెం గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన కంపెనీల కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గతంలో అక్కడ జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన విషయాన్ని ప్రస్తావిస్తూ, శాసనసభ సమావేశాల అనంతరం అధికారులతో చర్చించి కంపెనీలను మరో ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మూసీ నది శుద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మల్‌రెడ్డి రంగారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సంబంధిత రహదారి పనులకు ఎల్‌ఓఏ, టెండర్ ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. పునాది వేసి రెండు నెలలు పూర్తయిందని, మీర్గాన్‌పేట, కుంట్లూరు, కోహెడ అంతర్జాతీయ మార్కెట్‌కు వెళ్లే మార్గం కావడంతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. వచ్చే వారం పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. చెరువుల ఆక్రమణలపై ఎమ్మెల్యే మందుల సామేలు అడిగిన ప్రశ్నకు స్పందించిన మంత్రి, ఈ అంశాన్ని సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్కడ చేపల చెరువులు ఏర్పాటు కాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

### కొండగట్టు ఘాట్ రోడ్డుకు త్వరలో శంకుస్థాపన

కొండగట్టు అంజన్న దేవాలయ ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన రూపకల్పన మూడు, నాలుగు రోజుల క్రితమే పూర్తయిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గతంలో జరిగిన ప్రమాదంలో 90 మంది మృతి చెందిన విషయాన్ని ప్రస్తావించారు. త్వరలోనే ఘాట్ రోడ్డుకు అనుమతులు తీసుకుని, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన అంశాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గంలోని చిన్న మున్సిపాలిటీలు ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రస్తావించగా, కొత్తగా ఆర్డీవో కార్యాలయం మంజూరైతే ఆలేరు ప్రాంతానికి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. యాదగిరిగుట్టకు రోజుకు సుమారు లక్ష మంది భక్తులు వస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. వంతెనకు బదులుగా రహదారి విస్తరణ చేపట్టే అంశంపై కసరత్తు జరుగుతోందన్నారు.

## రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన దక్షిణాది ప్రాంత వ్యవసాయ సదస్సులో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో రైతుల ఆర్థిక భద్రత, వ్యవసాయ అభివృద్ధి, సాంకేతిక వినియోగం, మార్కెట్ మద్దతు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలను వివరించారు. రైతు భరోసా పథకం కింద ఎకరాకు ఏటా రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రూ.35,839 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. 2026 వానాకాలం సీజన్‌లో కేవలం తొమ్మిది రోజుల్లోనే 70.40 లక్షల మంది పట్టాదారులకు రూ.8,759 కోట్ల రైతు భరోసా నిధులను నేరుగా ఖాతాల్లో జమ చేశామని వివరించారు.

### రూ.21 వేల కోట్లతో పంట రుణమాఫీ

రైతు రుణమాఫీ పథకం ద్వారా ఒక్కో రైతు కుటుంబానికి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసినట్లు తుమ్మల తెలిపారు. దాదాపు 25 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కల్పిస్తూ సుమారు రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. రైతు బీమా పథకం ద్వారా గత మూడేళ్లలో రూ.3,531 కోట్ల ప్రీమియం చెల్లించి, 42 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు భద్రత కల్పించామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని మంత్రి తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నిపుణుల సలహాలు అందిస్తున్నామని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సరళంగా, న్యాయంగా, పారదర్శకంగా అమలు చేశామని వివరించారు.

### ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దాదాపు లక్ష హెక్టార్ల భూమిని అదనంగా ఆయిల్‌పామ్ సాగులోకి తీసుకురాగా, 72 వేల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని చెప్పారు. ఆయిల్‌పామ్ రైతులకు ధర భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని పునఃపరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తాజా ఆయిల్‌పామ్ గెలలకు (ఎఫ్‌ఎఫ్‌బీలు) టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

### MSP కంటే ధరలు తగ్గితే ప్రభుత్వ కొనుగోళ్లు

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కంటే మార్కెట్ ధరలు తగ్గిన సందర్భాల్లో రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం స్వయంగా కొనుగోళ్లు చేపట్టిందని మంత్రి తెలిపారు. మొక్కజొన్నకు సుమారు రూ.6 వేల కోట్లు, జొన్నకు రూ.1,100 కోట్లకు పైగా విలువైన కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎంఎస్‌పీ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బాధ్యత వహించాలని తుమ్మల కోరారు. మొక్కజొన్న, జొన్నలను ధరల మద్దతు పథకం (పీఎస్‌ఎస్) కింద నాఫెడ్ వంటి కేంద్ర సంస్థల ద్వారా సమర్థవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. మార్కెట్ ధరలు ఎంఎస్‌పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు పీఎస్‌ఎస్‌లోని 25 శాతం పరిమితిని సడలించాలని లేదా తొలగించాలని కోరారు. రాష్ట్రాలు అదనంగా చేపట్టే కొనుగోళ్ల ఖర్చులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

### వాతావరణ మార్పులపై ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి

వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎల్‌నినో ప్రభావం, అనిశ్చిత వర్షాలు, దీర్ఘకాలిక పొడి పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేకంగా 'ఎల్‌నినో సహాయ నిధి' ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. సూక్ష్మ సేద్యం, నీటి పొదుపు చర్యలకు కేంద్ర ప్రభుత్వం మరింత సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీ ఉపకులాల లెక్కింపునకు ప్రత్యేక కాలం ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. కుల గణనకు ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నందున కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, సకల జన సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాలిటిక్స్ బియాండ్ క్యాస్ట్' సదస్సులో ఆమె మాట్లాడారు. కేంద్రం కేవలం బీసీ కాలమ్‌ను మాత్రమే ఏర్పాటు చేస్తామని చెబుతోందని, బీసీల్లోని ఉపకులాలకు కూడా ప్రత్యేక కాలమ్ ఉండాలని కవిత అన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఒకే కులానికి భిన్నమైన హోదాలు, ఉపకులాల విభజనలు ఉన్నాయని తెలిపారు. ఉపకులాలను విడిగా లెక్కించకపోతే ఆయా కులాల జనాభా వాస్తవానికి కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. తమ కులమైన వెలమ కులం ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఉపకులాలుగా ఉన్న విషయాన్ని కవిత ప్రస్తావించారు. కుల గణనలో ఒకే కాలమ్ ఉంటే ఉపకులాలుగా ఉన్నవారి లెక్కలు వేర్వేరు కులాల కింద నమోదయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల బీసీల జనాభా తగ్గించి చూపే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం అనుసరిస్తున్న విధానంపై తమకు అనుమానాలు కలుగుతున్నాయని, బీసీలు ఐక్యంగా పోరాడకుండా రాజకీయ వ్యూహం అమలు చేస్తున్నట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

### సరైన గణాంకాలతోనే సమర్థ విధానాలు

సరైన గణాంకాలు అందుబాటులో ఉన్నప్పుడే ప్రజలకు అవసరమైన విధానాలను రూపొందించగలమని కవిత తెలిపారు. కులాల పేర్లలో స్పెల్లింగ్ తప్పులు జరిగినా వాటిని వేర్వేరు కులాలుగా నమోదు చేసే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల కులాల జాబితాతో పాటు ఉపకులాల వివరాలను కూడా కచ్చితంగా నమోదు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా వివరాలను తక్కువగా చూపిందని కవిత ఆరోపించారు. గ్రామాల వారీగా కులాల జనాభా వివరాలు ఇవ్వాలని కోరినా అందుబాటులోకి తీసుకురావడం లేదని విమర్శించారు. కేంద్రం చేపట్టే కుల గణనలో ఉపకులాలకు ప్రత్యేక కాలమ్ చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎంతటి ఉన్నత పదవుల్లో ఉన్నవారైనా కుల వివక్షను ఎదుర్కొంటున్నారని కవిత అన్నారు. రాష్ట్రపతి, స్పీకర్ వంటి అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు కూడా వివక్షకు గురైన ఘటనలను ప్రజలు చూశారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంకా లక్షలాది మంది తమకు తెలియకుండానే ప్రతిరోజూ కుల వివక్షను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల లంబాడాలకు ఇళ్లు ఇవ్వొద్దంటూ బోర్డు ఏర్పాటు చేసిన ఘటనను ప్రస్తావిస్తూ, కులం ఆధారంగా ఇళ్లు ఇవ్వకపోవడం ఎంతటి దారుణమో అర్థం చేసుకోవాలని అన్నారు. ఒక వ్యక్తితో కలిసి కూర్చున్నా, ముట్టుకున్నా ఏదో జరుగుతుందనే వివక్షపూరిత ఆలోచనా విధానం సమాజంలో బలంగా పాతుకుపోయిందని వ్యాఖ్యానించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# రంగారెడ్డి



## తీన్మార్ మల్లన్న పాదయాత్రకు శంషాబాద్ ప్రజల ఘన స్వాగతం

**- టీ పాయింట్ వద్ద స్థానికులతో ముఖాముఖి**

**- సమస్యల పరిష్కారానికి హామీ**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య ) :



హైదరాబాద్ నుంచి పాదయాత్రగా శంషాబాద్ చేరుకున్న తీన్మార్ మల్లన్నకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ఓ టీ పాయింట్ వద్ద ఆయన కాసేపు సేదతీరి, అక్కడికి వచ్చిన సామాన్య ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులతో నేరుగా ముచ్చటించారు.?ఈ సందర్భంగా శంషాబాద్ ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్ల దుస్థితి, నిత్యం తీవ్రమవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, తీవ్ర తాగునీటి కొరతపై స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వీటితో పాటు బహదూర్ గూడ భూముల వివాదం, యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలను కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.?ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను ఓపిగ్గా విన్న తీన్మార్ మల్లన్న, వాటన్నింటినీ నోట్ చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నామమాత్రపు పాలనతో ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటానని, ప్రజా గొంతుకై పోరాడతానని స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తన పాదయాత్రను శంషాబాద్ నుంచి ముందుకు కొనసాగించారు.

## శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**ఘనంగా సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులు**

మంథని, సెప్టెంబర్ -18 ( వార్త వేదిక సూర్య )



మంథని పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవన్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, మురలీధర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమేశ్వరాలయ చైర్మన్ గా గుండా రాజు

మంథని, సెప్టెంబర్ -18 ( వార్త వేదిక సూర్య )



మంథని పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గౌతమేశ్వరాలయ చైర్మన్ గా గుండా రాజు ను నియమిస్తూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. శ్రీ గౌతమేశ్వరాలయ చైర్మన్ గా తనను నియమించడం పట్ల గుండారాజు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మంథని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బోయినిపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా గుండారాజు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు





## మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**- తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డి నగర్, ఆర్‌జీకే కాలనీ, కాటేదాన్ తదితర ప్రాంతాల్లో వినాయక చవితి పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పలు వినాయక మండపాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.

వివిధ మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను యువత, ప్రజలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద భద్రతా చర్యలను పాటిస్తూ పోలీసు అధికారులకు ప్రజలు, యువకులు సహకరించాలని కోరారు. పండుగ వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# నెక్నంపూర్‌లో అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు

**పార్టీలకు అతీతంగా నాయకులు, భక్తులకు ఆహ్వానం**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య ) :

పార్వతీ నందనుడు గజాననుడి నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం అందించేందుకు వి ఆర్ 4 సహాయోగ్ చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని నెక్నంపూర్ సరస్సు ఎదురుగా ఉన్న పార్కింగ్ దారి పక్కన గత నాలుగు సంవత్సరాలుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 20, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తి శ్రద్ధలతో, సేవా భావంతో ప్రసాద వితరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, స్థానిక నాయకులు, భక్తులను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువనేత కార్తీక్ రెడ్డితో పాటు స్థానిక నాయకులందరినీ





కార్యక్రమానికి ఆహ్వానించినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు, స్థానికులు సహకరించాలని వి ఆర్ 4 సహాయోగ్ చారిటెబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు, దిలీప్ కక్కడ, బొడ్డు శ్రీధర్, దేవి ప్రియ, మహాలక్ష్మి తదితరులు కోరారు.

## గణనాధుని దర్శించుకున్న టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - లచ్చుమల్ల వెంకన్న - మంజుల దంపతులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(వార్త వేదిక సూర్య)

గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని హయత్ నగర్ శ్రీ సాయి నగర్ లో గణనాధుని సన్నిధిలో టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న - మంజుల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా లచ్చుమల్ల వెంకన్న మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతి



ఒక్కరి కుటుంబంలో మంచి జరగాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుంది



**మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్**

మంథని, సెప్టెంబర్ -18 ( వార్త వేదిక సూర్య )

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ల ఆశీస్సులతో పదవులు స్వీకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా ఎన్నికైన ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం చైర్మన్ గా వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గా గుండ రాజు వీరి నియామక పట్ల చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం తరుపున శుక్రవారం మున్సిపల్ కార్యలయంలో వారికి సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.... కష్టపడ్డ ప్రతి కార్యకర్త ను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను మంథని నియోజకవర్గం, మునిసిపాలిటీలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆరెల్లి కిరణ్ గౌడ్ కి సూచించారు, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండ రాజు లకు రాబోయే పుష్కరాలను విజయవంతం చేయాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని అదేవిదంగా శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం వద్ద ఏ పండుగ వచ్చిన భక్తులు అధిక సంఖ్య లో స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తుంటారు అందుకు అనుగుణంగా తగిన భద్రతలు చేపట్టి, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లకు తెలిపారు . మీ ముగ్గురికి కూడా మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు లతో పాటు మా పాలకవర్గం కూడా మీకు ఎల్లప్పుడూ మద్దతు గా ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గుండ రాజు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## సంగారెడ్డిలో 26 మంది ఆరోగ్యమిత్రుల నియామకం

సంగారెడ్డి వార్తా వేదిక సూర్య , సెప్టెంబర్ 18:

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంపికైన 26 మంది ఆరోగ్యమిత్రులకు సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ విజయభాస్కర్ గురువారం నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా నియమితులైన ఆరోగ్యమిత్రులు వెంటనే విధుల్లో చేరాలని ఆయన సూచించారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలను మరింత చేరువ చేయడంలో ఆరోగ్యమిత్రులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర ఉద్యోగులు నాగరాజు, ప్రసాద్, నూతన ఆరోగ్యమిత్రులు పాల్గొన్నారు.

## బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 22 న ఐబి వద్ద రక్తదాన శిబిరం

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి సెప్టెంబర్ 18:



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 22న ఐబీ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఐబీలో ఉదయం 10.30 గంటలకు ఈ రక్తదాన శిబిరం ప్రారంభం కానుంది. బండారు యాదగిరి జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. యువత, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## గణనాథుని సేవలో యువత.. ఘనంగా గణేష్ వేడుకలు

**బిఆర్ఎస్ యువ నాయకులు - తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ యువ నాయకులు తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, చింతకింది సాయి కిరణ్ కరుణాకర్, మధు, శెట్టి సాయి, కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామలశివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, ఆమంచ బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని ముషీరాబాద్ యువశక్తి టీం చేపల మార్కెట్ రాజకిరణ్ మహేష్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. 2028 లో తిరిగి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బాధ్యతలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనుగుల సాయికిరణ్, చింతకింది మల్లేష్, తిరుమల రవి, తిరుమల సంతోష్, చింతకింది సాయి కిరణ్, కర్నాటి ఆనంద్ కుమార్, పులి శివకుమార్, కొండా కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ దంపతులు

మంథని, సెప్టెంబర్ -18 ( వార్త వేదిక సూర్య )



మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ –సతీమణి మాజీ ఎంపీటీసీ ప్రవళిక దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 121
శనివారం
19 సెప్టెంబర్ 2026

# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా గంధం రాజు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య) :**
కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ గంధం రాజు తో కలిసి కేక్ కట్ చేసి, పూలమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గంధం రాజు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని గంధం రాజు ని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతర పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని గంధం రాజు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# నల్లగొండ



## దశ దిన కర్మ కార్యక్రమం లలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మంథని, సెప్టెంబర్ -18 ( వార్త వేదిక సూర్య )**
మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన తాటి మల్లయ్య మాతృమూర్తి తాటి రామక్క ఇటీవల మరణించగా వారి దశ దిన కర్మ కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా ఆ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని రమక్క చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు,గాజుల సురేష్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.మంథని పట్టణంలో తన సమీప బంధువు సోదరి చౌదరి సుశీల దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు.

## గణేష్ నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(వార్త వేదిక సూర్య)**



గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని తార్నాక డివిజన్ నాగార్జున నగర్ కాలనీ గౌరి శంకర్ అధ్వర్యంలో గణేష్ నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరి కుటుంబంలో మంచి జరగాలని కోరారు.

## మూడు మండలాల్లో టాస్కా కమిటీలు ఏర్పాటు

**కోదాడ,సూర్యాపేట జిల్లా, సెప్టెంబర్ 17: వార్త వేదిక సూర్య:**



టాస్కా జిల్లా అధ్యక్షుడు గుడుగుంట్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో సీనియర్ సిటిజన్ల సమావేశాలు నిర్వహించి మండల కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. పాలకీడు అధ్యక్షుడిగా బైరెడ్డి రాఘవరెడ్డి, నేరేడుచర్ల అధ్యక్షుడిగా గజ్జెల కోటేశ్వరరావు, గరిడేపల్లి అధ్యక్షుడిగా అంకతి వీరయ్య ఎంపికయ్యారు. ఆయా మండలాల్లో గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కోశాధికారులు, ఈసీ సభ్యులను నియమించారు. కమిటీల ఏర్పాటులో సహకరించిన జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మద్ది ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు స్వామి బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రామయ్య, గుండా బిక్షపతిలకు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్లు ప్రజలవి.. పదవులు ఉత్తమ్ దంపతులకా?

**కోదాడ , సెప్టెంబరు 18, : (వార్తా వేదిక సూర్య )**
హుజూర్‌నగర్, కోదాడ ప్రజలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి దంపతులకు ఏళ్లుగా ఓట్లు వేసి గెలిపిస్తున్నప్పటికీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావత్ సుమన్ ఆరోపించారు.
అభివృద్ధి పనుల కాంట్రాక్టుల వివరాలను లెక్కలతో సహా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆయా వర్గాలకు న్యాయం చేస్తూ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని సుమన్ కోరారు.

# ఆర్ఎస్ఎస్ ముసుగులో సాగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాలి

### నల్లగొండలో పెద్ద ఎత్తున నిరసన..
### దుష్ప్రచారానికి పాల్పడుతున్న పంది ప్రసాద్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలి
### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్తా వేదిక సూర్య )**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ, ఆయన కల్పిత నాయకుడు అంటూ ఆర్ఎస్ఎస్ ముసుగులో సాగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు.
అంబేద్కర్‌ను కల్పిత నాయకుడు అంటూ పుస్తకం విడుదల చేస్తానని ప్రచారం చేస్తున్న పంది ప్రసాద్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని, సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి (డి. ఈ. ఓ) కార్యాలయం ముందు ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), మాల మహానాడు, మరియు వివిధ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదు**

ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున, అద్దంకి రవీందర్, తెలగమల యాదగిరి, యనమల అనిల్, గాదే నరసింహ మాట్లాడుతూ...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదని, కోట్లాది అణగారిన ప్రజలకు ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం అందించిన మహనీయుడని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన చారిత్రక పాత్రను వక్రీకరించి, ఆయనను కల్పిత నాయకుడిగా చిత్రీకరించడం రాజ్యాంగ విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా అంబేద్కర్ సాగించిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, మహిళల హక్కులు, దళితులు, ఆదివాసీల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషిని ఎవరూ చెరిపివేయలేరని తెలిపారు. అంబేద్కర్‌ను అవమానించేలా పుస్తకాలు విడుదల చేస్తామని, దుష్ప్రచారం చేస్తామని ప్రకటించడం సామాజిక సామరస్యానికి భంగం కలిగించే చర్యలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం, పోలీసులు కఠినంగా స్పందించాలని కోరారు.

**ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలాన్ని తిప్పికొట్టాలి**

అంబేద్కర్ ఆలోచనలకు వ్యతిరేకంగా, కుల వివక్షను సమర్థించే మనువాద భావజాలాన్ని ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని నాగార్జున పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం కల్పించిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సామాజిక న్యాయాన్ని



అవమానించడమేనని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు ప్రజాసంఘాలు, దళితులు, బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**ప్రధాన డిమాండ్లు**

1. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్న పంది ప్రసాద్‌పై వెంటనే కేసు నమోదు చేసి, చట్టప్రకారం అరెస్టు చేయాలి.
2. అంబేద్కర్‌ను అవమానించే పుస్తకాన్ని విడుదల చేయాలనే ప్రయత్నాన్ని చట్టపరంగా పరిశీలించి, నేరం రుజువైతే కఠినంగా శిక్షించాలి.
3. పంది ప్రసాద్ బహిరంగంగా సమాజానికి క్షమాపణ చెప్పాలి. అంబేద్కర్‌పై చేసిన అవమానకర వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి.
4. అంబేద్కర్‌పై దుష్ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు, సామాజిక విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలి.
5. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చారిత్రక పాత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలి.
6. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రాలు, రాజ్యాంగ ప్రతుల అవమానానికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
7. పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జీవితం, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
8. కుల వివక్ష, అంటరానితనం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.
9. అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకు సామాజిక ప్రజాసంఘాలతో ప్రభుత్వం ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకోవాలి.
10. రాజ్యాంగ హక్కులు, దళితులు, ఆదివాసీలు, గిరిజన బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు అద్దంకి రవీందర్, తెలగమల్ల యాదగిరి, రేఖల సైదులు ఏన్నమల్ల అనిల్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీంద్రకుమార్, గీత కార్మిక సంఘం నాయకులు కొండా వెంకన్న, పోలీ సత్యనారాయణ చందా యాదగిరి శ్రావణ్ కుమార్ నరేందర్ లక్ష్మణ్ భరత్ కుమార్ శ్రీనివాస్ ప్రసాద్ చరణ్ తేజ్ పవన్ కుమార్ సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

### అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్తా వేదిక సూర్య )**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో త్వరలో నిర్వహించనున్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో పోటీ పడుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన 500 మంది నిరుద్యోగ యువతి, యువకులను ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో వారికి ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు పోలీస్ నియామక పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన శారీరక దారుఢ్య శిక్షణ (ఫిజికల్ ట్రైనింగ్), రాత పరీక్షకు సంబంధించిన సిలబస్‌పై బోధన, మాక్ టెస్టులు, పరీక్షా విధానంపై అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు, నిపుణుల ఆధ్వర్యంలో అభ్యర్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందిస్తూ, రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్లలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచేలా అభ్యర్థులను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే అభ్యర్థులు కింది గూగుల్ ఫామ్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు



చేసుకోవచ్చు : https://forms.gle/Ha8ZK33Y1emVCKmx6 అలాగే ఎస్ఐ/కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్నపార్ట్ -× అప్లికేషన్ ఫాం ప్రతిని వెంట తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు 20 సెప్టెంబర్ 2026 న ఆదివారం ఉదయం 9.00 గంటలకు ముందుగానే క్రింది కేంద్రాల్లో సంబంధిత సబ్ డివిజన్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని, స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలని జిల్లా ఎస్పీ సూచించారు. నల్లగొండ సబ్ డివిజన్ అభ్యర్థులు: ఎన్.జి. కళాశాల, నల్లగొండ, మిర్యాలగూడ సబ్ డివిజన్ అభ్యర్థులు: మీనా ఇంజినీరింగ్ కళాశాల, మిర్యాలగూడ, దేవరకొండ సబ్ డివిజన్ అభ్యర్థులు : కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మీనాక్షి సెంటర్స్, డిండి క్రాస్ రోడ్. నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగం సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో వివరాలు అడిగి తెలుసుకోవలని చెప్పారు.



## బుల్లెట్ ట్రైన్ కోసం న్యాయవాదుల భారీ ర్యాలీ

**కోదాడ, సూర్యాపేట, సెప్టెంబర్ 18, వార్త వేదిక సూర్య :**
సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్, ఎన్‌హెచ్-65 రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రం బంద్‌లో భాగంగా న్యాయవాదులు భారీ ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు విధులకు హాజరుకాకుండా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రతిపాదించిన శంషాబాద్--ఇబ్రహీంపట్నం--చౌటుప్పల్--చిట్యాల--నకిరేకల్--సూర్యాపేట--కోదాడ--జగ్గయ్యపేట--అమరావతి మార్గంలో రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మార్గం ద్వారా ప్రజలు, రైతులు, వ్యాపారులు, విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రైల్వే సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, ఉపాధ్యక్షుడు పోలబోయిన నరసయ్యతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## చండూర్ పోలీస్ స్టేషన్,సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి : జిల్లా ఎస్పీ

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్తా వేదిక సూర్య )**



నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం చండూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. అలాగే స్టేషన్‌లోని క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీడీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, స్టేషన్ రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, గతంలో నేరాలు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరమైన పరిధిలో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.
రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చోట్ల బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సెలవులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ రాము ఎస్.ఐ శివకుమార్ పాల్గొన్నారు.

## కళాకారుల బతుకులతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం: కోట వీరస్వామి

**కోదాడ, సెప్టెంబరు 18, వార్త వేదిక సూర్య :**



తెలంగాణ సాంస్కృతిక సారధిలో అర్హులైన కళాకారులకు 1,000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట వీరస్వామి డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రావు భవన్‌లో నిర్వహించిన కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే కళాకారుల సంఘం నాయకులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కళాకారులను ఏకం చేసి ఆందోళనలు, రాస్తారోకోలు, చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాముల కృష్ణయ్య, కోశాధికారి మల్లెపాక లింగయ్య, జల్ల సువర్ణ, నెమ్మాది రమణ, అయితబోయిన వెంకన్న, మామిడి శ్రీనివాస్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్

## నాగర్ కర్నూల్ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాన్ని వాణిజ్య అవసరాలకు లీజుకు

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 18

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నల్లవెల్లి రోడ్లో ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న మున్సిపాలిటీకి సంబంధించిన ఖాళీ స్థలాన్ని వాణిజ్య అవసరాల నిమిత్తం మూడు (03) సంవత్సరాల కాలపరిమితికి లీజుకు ఇవ్వాలని నిర్ణయించబడినది. ఈ ఖాళీ స్థలంలో మొత్తం 07 షాపులకు సమానంగా స్థలాన్ని కేటాయించ నున్నది. ప్రతి షాపుకు కేటాయించబడే స్థలం 10 అడుగులు ఇ20 అడుగులు విస్తీర్ణంలో ఉంటుంది.

**లీజు నిబంధనలు మరియు షరతులు:**

1. ఆసక్తి గల వ్యక్తులు మున్సిపల్ కమిషనర్, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పేరున రూ.5,000/- (ఐదు వేల రూపాయలు మాత్రమే) చీశీఅ-=వటబఅఝుఎశ్రీవ ణణ, మరియు రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే) =వటబఅఝుఎశ్రీవ ణణ సమర్పించవలెను.
2. దరఖాస్తులను 17.09.2026 నుండి 24.09.2026 వరకు నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించవలెను. అందిన దరఖాస్తుదారుల నుండి లక్కీ డిప్ (రాబఎవఎ ణఱజూ) పద్ధతిలో షాపుల స్థలాల ఎంపిక నిర్వహించబడుతుంది. లక్కీ డిప్ ప్రక్రియ తేది: 25.09.2026న ఉదయం 11:30 గంటలకు, నాగర్ -కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో, దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించబడుతుంది.
3. లక్కీ డిప్ ద్వారా షాపు స్థలానికి ఎంపికైన దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చులతో షాపులను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. ప్రతి షాపుకు నెలసరి అద్దె రూ.6,000/- గా నిర్ణయించబడింది. లీజు కాలంలో ప్రతి సంవత్సరం నెలసరి అద్దెపై 10% చొప్పున పెంపు అమలు చేయబడుతుంది.
4. షాపులను ఏర్పాటు చేసి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వారు సంబంధిత చట్టాలు, మున్సిపల్ నిబంధనలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. లీజుకు సంబంధించిన ఇతర నిబంధనలు, షరతులు మరియు దరఖాస్తు విధానం గురించి వివరాలను నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో తెలుసుకోవచ్చు. ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు నిర్ణీత తేదీలలో తమ దరఖాస్తు లను సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో కోరడమైనది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో చేతివాటం ప్రదర్శిస్తే క్రిమినల్ కేసులు

### మీడియా కథనాలపై రాష్ట్ర విజిలెన్స్ అధికారుల విచారణ

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా



నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి మీడియాలో ఇటీవల ప్రచురితమైన వివిధ వార్తా దిన పత్రికల కథనాలపై రాష్ట్ర విజిలెన్స్ అధికారి బాలరాం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో శుక్రవారం బిజినపల్లి మండలం, అచ్చంపేట పట్టణంలో పర్యటించి విచారణ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సంబంధిత ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమావేశమై, మీడియా కథనాల్లో ప్రస్తావించిన అంశాలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సంబంధించిన అంశాలపై అధికారుల నుంచి వివరణలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విజిలెన్స్ అధికారి బాలరాం మాట్లాడుతూ....., ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధికారులు లేదా ఇతర వ్యక్తులు ఎవరైనా చేతివాటం ప్రదర్శించినట్లు తేలితే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.

బిజినపల్లి, అచ్చంపేట పట్టణాల్లో లబ్ధిదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం లేదా ఇతర అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే, బాధ్యులపై కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విచారణ సందర్భంగా సంబంధిత అధికారులు అవసరమైన వివరాలు, వివరణలను విజిలెన్స్ అధికారులకు అందించారు. మీడియా కథనాల్లో పేర్కొన్న అంశాలపై నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి అవసరమైన తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## డాక్టర్ రమాదేవి ణవీజు అకాడమిక్ ప్రమోషన్ సందర్భంగా "మై జర్నీ "బుక్ అందజేసిన గిద్ద విజయ్ కుమార్ స్వేరో

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 18




నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా కొన్ని సంవత్సరాలుగా మా జిల్లాకు సేవలందించిన డాక్టర్ ఎం రమాదేవి మేడం ఈ మధ్యలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ గా ప్రమోషన్ ఇచ్చిన సందర్భంగా నేడు గిద్ద విజయ్ కుమార్ స్వేరో నాగర్కర్నూల్ జిల్లా కోకన్వీనర్ హైదరాబాద్ కోటి లోని డైరెక్టు మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ ఆఫీస్ కి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందోత్సవాన్ని వ్యక్తం చేసి దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని మరియు ఉద్యోగరీత్యా ఇంకా గొప్ప స్థాయికి ఎదగాలని మాట్లాడుతూ స్వేరోస్ నెట్వర్క్ లోని స్వేరో అలవాటుగా వస్తున్న విషయాన్ని కి గుర్తుగా కాన్షి కిరణ్ రచించిన"మై జర్నీ "బుక్ అందజేస్తూ బుక్కులోని కొన్ని విషయాలను గూర్చి మాట్లాడిన గిద్ద విజయ్ కుమార్ స్వేరో నాగర్కర్నూల్ జిల్లా కోకన్వీనర్ మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు...

## నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి



### ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

### ఇంటి స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టులకు మద్దతు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్తా వేదిక సూర్య )





నల్లగొండలో 30 ఏళ్లుగా ఇంటి స్థలం పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలమిచ్చే బాధ్యతను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం టి యూడబ్ల్యూజే (ఐజేయు ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే తమ కుటుంబంలో బాధలు ఉన్నప్పటికిని, కుటుంబ సభ్యులకి అనారోగ్యం ఉన్నప్పటికిని బయటికి చెప్పుకోకుండా ఈరోజు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు నల్లగొండలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. హైదరాబాద్ వంటి నగరంలో కోట్ల రూపాయల విలువైన భూములతో పాటు, నల్లగొండలో విలువైన స్థలాలు ఇండ్లు క్రమబద్ధీకరణ పేరుతో అడ్డికి పావుశేరు అన్న విధంగా కట్టబెడుతున్న ప్రభుత్వం జర్నలిస్టులకు 200 గజాల నుంచి 300 గజాల ఇంటి స్థలాలు ఇస్తే నష్టం ఏమీ ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా నల్లగొండ నియోజకవర్గం నుంచి ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలో జర్నలిస్టులకు నల్లగొండలో ఇంటి స్థలం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. నల్లగొండలో జర్నలిస్టు చేసిన పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, పోరాటం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. నల్లగొండలో జర్నలిస్టులకుఇంటి స్థలం లేని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, తీసుకెళ్తానన్నారు. గతంలో శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలపై ప్రస్తావించాలని, రాబోయే శాసన మండలి సమావేశాల్లో కూడా ఓసారి ప్రత్యేకంగా నల్లగొండ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు.

**జర్నలిస్టుల కోసం మంత్రి కార్యాలయం ముట్టడిస్తా : నాగం**

నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వకుండా సంవత్సరాల తరబడినిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసన గా జర్నలిస్టుల పక్షాన పోరాటం నిర్వహిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగము వర్షిత్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల తొలిరోజు దీక్షలకు మద్దతు పలికిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో తరఫున మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్ రెడ్డి, యూసుఫ్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగిశ్రవణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.సలీం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్. నల్లగొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, 36 డివిజన్ గంట్ల అంత రెడ్డి,నాయకులు తేలు అన్న రవి, బిజెపి నాయకులు పాలకూరి రవి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, నాయకులు జక్కల పరమేష్, ఎస్ కే సలీం, దోటి శ్రీనివాస్, జిల్లా యాదయ్య, అశ్వక్, మదనాచారి, కత్తుల యాదగిరి,వంగల శ్రీనివాస్ రెడ్డి చింత యాదగిరి,సయ్యద్, తెలగమల్ల దశరథ, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## పశువుల వివరాల డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్‌లో భాగంగా జిల్లాలోని అన్ని పశువుల వివరాలను 100 శాతం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో పశువుల వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన పశువుల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో మొత్తం 31 లక్షల 6,607 పశువులు, ఇతర జంతువులు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు 78 శాతం పశువుల వివరాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...., మిగిలిన పశువుల వివరాల నమోదును వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా పశువుల వివరాల నమోదును పర్యవేక్షిస్తూ, ఎలాంటి జంతువు వివరాలు నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేసే వివరాలు ఖచ్చితంగా, తప్పులు లేకుండా ఉండేలా సంబంధిత సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డిజిటల్ లైవ్‌స్టాక్ వివరాల నమోదుతో పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే సేవలు, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, ఏడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## యన్మన్‌గండ్లలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య ):

నవాబుపేట మండలంలోని యన్మన్‌గండ్ల గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.

గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రుచులు ప్రారంభం

### మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య ):



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "పాలమూరు రుచులు -- మన ఊరి రుచి మీ ఇంటి వరకు" హోటల్‌ను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులు శ్రీకాంత్, రాజశేఖర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎర్ర శేఖర్ మాట్లాడుతూ.. పాలమూరు సంప్రదాయ రుచులతో ఏర్పాటు చేసిన ఈ హోటల్ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానిక రుచులను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇలాంటి హోటళ్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

కార్యక్రమం అనంతరం హోటల్ యాజమాన్యం ఎర్ర శేఖర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో హోటల్ సిబ్బంది, నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిన లింగంపల్లి యువత

### 30 మంది యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం

నవాబుపేట, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య):



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నవాబుపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తానం సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డి సమక్షంలో యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుకూలంగా ఉంటూ, గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

శశికళ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ముంత నర్సింహులు, అంబదాస్ నాయక్, బంక వెంకటయ్య, కోస్గి రాజు, మల్లేష్, లింగంపల్లి నాయకులు సుధాకర్ రెడ్డి, వినోద్ రెడ్డి, గోవిందుగారి నర్సింలు, శేఖరయ్య, నవీన్, కొంగల కృష్ణయ్య, కొంగల అంజిలయ్య, ఎర్రోళ్ల సత్తయ్య, కొంగల యాదయ్య, కొంగల అంజయ్య, ప్రకాష్, భానుప్రకాష్, మల్లేష్, నరేష్, లింగమయ్య, యాదయ్య, శివకుమార్, విఘ్నేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 121
శనివారం
19 సెప్టెంబర్ 2026

## 15 రోజుల్లో హ్యామ్ రోడ్ల పనులు ప్రారంభం

### జీరో అవర్‌లో ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 18:( వార్త వేదిక సూర్య )



రాష్ట్రంలో హ్యామ్ పద్ధతిలో చేపట్టనున్న రహదారి పనులకు సంబంధించి లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్‌ఓఏ) జారీ చేసి, ఒప్పంద ప్రక్రియను కూడా పూర్తిచేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. వర్షాకాలం కారణంగా పనులు ప్రారంభించలేకపోయామని, రానున్న 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ఆర్‌బీఐ, హడ్కో రుణాలు తీసుకున్నామని, రాష్ట్రవ్యాప్తంగా రహదారి పనులన్నింటినీ ప్రారంభించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

దోతిగూడెం గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన కంపెనీల కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గతంలో అక్కడ జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన విషయాన్ని ప్రస్తావిస్తూ, శాసనసభ సమావేశాల అనంతరం అధికారులతో చర్చించి కంపెనీలను మరో ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మూసీ నది శుద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

**నాలుగు వరుసల రహదారి పనులు త్వరలో**

మల్‌రెడ్డి రంగారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సంబంధిత రహదారి పనులకు ఎల్‌ఓఏ, టెండర్ ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. పునాది వేసి రెండు నెలలు పూర్తయిందని, మీర్ఖాన్‌పేట, కుంట్లూరు, కోహెడ అంతర్జాతీయ మార్కెట్‌కు వెళ్లే మార్గం కావడంతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. వచ్చే వారం పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.

చెరువుల ఆక్రమణలపై ఎమ్మెల్యే మందుల సామేలు అడిగిన ప్రశ్నకు స్పందించిన మంత్రి, ఈ అంశాన్ని సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్కడ చేపల చెరువులు ఏర్పాటు కాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

**కొండగట్టు ఘాట్ రోడ్డుకు త్వరలో శంకుస్థాపన**

కొండగట్టు అంజన్న దేవాలయ ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన రూపకల్పన మూడు, నాలుగు రోజుల క్రితమే పూర్తయిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గతంలో జరిగిన ప్రమాదంలో 90 మంది మృతి చెందిన విషయాన్ని ప్రస్తావించారు. త్వరలోనే ఘాట్ రోడ్డుకు అనుమతులు తీసుకుని, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన అంశాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

**ఆలేరుకు ఆర్డీవో కార్యాలయం కేటాయింపుపై హామీ**

ఆలేరు నియోజకవర్గంలోని చిన్న మున్సిపాలిటీలు ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రస్తావించగా, కొత్తగా ఆర్డీవో కార్యాలయం మంజూరైతే ఆలేరు ప్రాంతానికి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

యాదగిరిగుట్టకు రోజుకు సుమారు లక్ష మంది భక్తులు వస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. వంతెనకు బదులుగా రహదారి విస్తరణ చేపట్టే అంశంపై కసరత్తు జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పర్వతమాల పథకం కింద యాదగిరిగుట్టతో పాటు ఇతర ప్రాంతాల్లో రెండు రోప్‌వేలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. యాదగిరిగుట్ట ప్రాంతంలోని నీటి సమస్యపై చర్చించి త్వరలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.

## విద్యుత్ఘాతానికి గురై రైతు మృతి

### రాయపట్నంలో విషాదం

మధిర సెప్టెంబర్ 18 ( వార్తా వేదిక సూర్య)



పొలంలో పనులు చేసుకుంటూ పంటకు నీరు పెట్టేందుకు విద్యుత్ మోటార్ వద్దకు వెళ్లి స్విచ్ వేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన కూరాకుల అంజన్ బాబు( 33) శుక్రవారం మృతి చెందారు. తన అన్న తో కలిసి గ్రామంలో వీరు కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్న పొలంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి గురై కింద పడిపోయిన తమ్ముడు ని హుటాహుటిన స్థానిక రైతులు గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరీక్షించిన వైద్యులు అంజన్ బాబు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. చిన్ననాటి నుండి కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే బాధ్యతలు పంచుకున్నాడు. కుటుంబంలో చిన్నవాడైన అందరితో కలిసి మెలిసి ఉండే అంజన్ బాబు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడంతో వారి కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధిర పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ తోపాటు ఎస్సై కిషోర్ కుమార్ సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## యన్మన్‌గండ్లలో విజయవంతంగా కొనసాగుతున్న

# వారాంతపు సంత



### చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులోకి నిత్యావసర వస్తువులు.. సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య):

నవాబుపేట మండల సమీపంలోని యన్మన్‌గండ్ల గ్రామంలో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న వారాంతపు సంత విజయవంతంగా కొనసాగుతోంది. గ్రామ సర్పంచ్ ఎం. రంజిత్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ హనుమంతు నాయక్ సహకారంతో ప్రారంభమైన ఈ వారాంతపు సంతకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రతి వారం నిర్వహిస్తున్న ఈ సంతకు యన్మన్‌గండ్లతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల నుంచి ప్రజలు వచ్చి తమకు అవసరమైన కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. గతంలో చిన్నచిన్న అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం గ్రామంలోనే వారాంతపు సంత అందుబాటులోకి రావడంతో సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, చిన్న వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించేందుకు ఈ



సంత ఉపయోగపడుతోంది. దీంతో ఒకవైపు ప్రజలకు అవసరమైన వస్తువులు అందుబాటులోకి వస్తుండగా, మరోవైపు స్థానిక వ్యాపారులకు కూడా ఉపాధి, ఆదాయ అవకాశాలు లభిస్తున్నాయి.

వారాంతపు సంత విజయవంతంగా కొనసాగుతుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, సంతను మరింత అభివృద్ధి చేస్తే భవిష్యత్‌లో మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి





### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్‌కు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ వినతి

మహబూబ్ నగర్ బ్యూరో , సెప్టెంబర్ 18 ( వార్తా వేదిక సూర్య):

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్యకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి పలు సూచనలు, డిమాండ్లను వినతిపత్రంలో పొందుపరిచినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయం సంవత్సరాలు గడుస్తున్నా అందని పరిస్థితి ఉందని, పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేసి, నిధులను నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో వినియోగించాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ పాయింట్లను నిబంధనల ప్రకారం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పారదర్శకత పాటించాలని కోరారు.

అలాగే రిజర్వేషన్ విధానంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

రేవులపల్లి గ్రామంలో దళితులపై, వారి ఇళ్లపై జరిగిన ఘటనలో బాధిత కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగినప్పటి నుంచి సంబంధిత బాధిత కుటుంబాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఎస్పీ, అదనపు కలెక్టర్, తహసీల్దార్ స్థాయి అధికారులు సందర్శించి భరోసా కల్పించలేదని వారు పేర్కొన్నారు. అధికారులు గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలకు ధైర్యం కల్పించడంతో పాటు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పిస్తే బాధితుల్లో మనోధైర్యం పెరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ జి. నర్సింహులు, ఇటిక్యాల మండల మహిళా కోఆర్డినేటర్ ఎం. వినోద, మల్దకల్ మండల కోఆర్డినేటర్ టి. పద్మతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన బాధిత కుటుంబాలకు చెందిన 16 మంది పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల్లో భాగంగా లక్ష్మీదేవి కి కుంకుమ అర్చన

ఖమ్మం, ( వార్తా వేదిక సూర్య)

ఖమ్మం నగరంలోని చందమామ అపార్ట్మెంట్ లో గణపతి నవరాత్రులలో



భాగంగా శుక్రవారం నాడు మహిళలు (అందరితో) సుమారు 50 కుటుంబాల వారితో లక్ష్మీదేవికి కుంకుమా అర్చనలు వేద పండితులు గండికోట నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ పూజ చేయడం జరిగింది.

లక్ష్మీ పూజ చేయడం అంటే ఐశ్వర్యం, దాన్య సంపద, కుటుంబ సౌభాగ్యం, సమాజ శ్రేయస్సు, ఇంకా వ్యాపార అభివృద్ధి కోసం చేస్తారని భక్తుల నమ్మకం. లక్ష్మీదేవిని ఆరాధించడం వల్ల ఇంట్లో శుభం సంపద సంతృప్తిని ఇస్తాయని భక్తుల విశ్వాసం.

# మహబూబ్‌నగర్



## సురక్ష గణపతి వద్ద ఘనంగా అన్నదానం

### ప్రజలకు, పోలీసు సిబ్బందికి స్వయంగా భోజనం వడ్డించిన ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 ( వార్తా వేదిక సూర్య):



మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్ష గణపతి సన్నిధిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, పోలీసు సిబ్బందికి స్వయంగా భోజన ప్రసాదాలను వడ్డించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాల్లో భక్తి, సేవాభావంతో నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక భావనలను పెంపొందిస్తాయని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

అనంతరం సురక్ష గణపతి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజా సంక్షేమంతో పాటు జిల్లాలో శాంతిభద్రతలు సక్రమంగా కొనసాగాలని ఎస్పీ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్‌ఎస్‌ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ప్యారసాని సురేష్తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రవాణా కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అభినందనీయం

### విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, సెప్టెంబర్ 18: ( వార్త వేదిక సూర్య )

రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను విద్యలో ప్రోత్సహించేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు.

'యువ మేధస్సుకు ప్రోత్సాహం--ఉజ్వల భవిష్యత్తుకు బాట' అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 750 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, సంరక్షకులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెరిట్ స్కాలర్‌షిప్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు అందిస్తున్న ప్రోత్సాహమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు.

ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు లేదా నాయకులుగా ఎదగాలనుకున్నా పట్టుదలతో ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సూచించినట్లుగా పెద్ద కలలు కనడంతోపాటు వాటిని సాకారం చేసుకునేందుకు శ్రమించాలని అన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడుతున్నారని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థానాలకు చేరుకోవడం ద్వారా తల్లిదండ్రుల శ్రమకు గౌరవం తీసుకురావాలని కోరారు.

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు తమ ప్రాణాలతోపాటు ఎదుటివారి ప్రాణాల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి మంత్రి రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వేగ పరిమితులను అతిక్రమించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగించడం, వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించకపోవడం వంటి అంశాలపై ప్రమాణం చేయించారు. పాదచారులు, పిల్లలు, వృద్ధులు, ఇతర వాహనదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.

డ్రైవింగ్ లైసెన్స్ పొందడం హక్కుతోపాటు బాధ్యత కూడా అని మంత్రి పేర్కొన్నారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, వాహన నియంత్రణ, రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డ్రైవింగ్ పరీక్షలు, శిక్షణ, నిబంధనలపై అవగాహనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆటోలు, ఇతర రవాణా వాహనాలు నడిపే డ్రైవర్లు డ్రైవింగ్ నైపుణ్య పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

జరిమానాలు విధించడం తమ లక్ష్యం కాదని, ప్రమాదాలను నివారించడం, ప్రజల్లో బాధ్యతను పెంపొందించడం, ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడమే ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. రోడ్డు భద్రత కేవలం రవాణా శాఖ బాధ్యత మాత్రమే కాదని, పోలీస్, రోడ్లు--భవనాల శాఖలు, డ్రైవర్లు, ప్రయాణికులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. 'జాగ్రత్తగా నడుద్దాం.. సురక్షితంగా ప్రయాణిద్దాం.. మన ప్రాణాలను, ఎదుటివారి ప్రాణాలను కాపాడుదాం' అనే సందేశంతో ప్రతి ఒక్కరిలో బాధ్యతా భావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY


# మెగా ఉద్యోగ మేళా పోస్టర్ ఆవిష్కరణ

- చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్
- ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం..
తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా
- 50కి పైగా కంపెనీలు.3,000 కి పైగా ఉద్యోగ అవకాశాలు







**చౌటుప్పల్, సెప్టెంబర్ 18 వార్తా వేదిక సూర్య** మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 27న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ మేళా జరగనుంది. ఇందులో 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని 3,000కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కంపెనీలు, తయారీ రంగం, బీపీఓ, సమాచార సాంకేతికత--సాఫ్ట్‌వేర్, ఆరోగ్య సంరక్షణ, బ్యాంకింగ్, రిటైల్--అమ్మకాలు, మార్కెటింగ్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో దోర్నాల గజేందర్, సంగిశెట్టి ధనుంజయ్, సిలివేరు విజయ్, సింగం కృష్ణ, చామల చింటూ, సిలివేరు ప్రభాస్, గంజి స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# కరెంటు కోతలు ఎత్తివేయాలి

ఎస్సీ ఈ ఆఫీస్ వద్ద రైతు సంఘం ధర్నా
ఓవర్ లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలి
తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్







**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 18 వార్తావేదిక సూర్య:** లో వోల్టేజీతో ఎండుతున్న పంటలను కాపాడాలి. కరెంటు కోతలను ఎత్తి వేయాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్సీ ఈ ఆఫీస్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ కరెంటు కోతలను ఎత్తివేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ సరఫరా సమయం పూర్తిస్థాయిలో రైతులకు అందకపోవడంతో పంటలకు సరైన నీరు అందించలేక పంటలు ఎండిపోతున్నాయని , ముఖ్యంగా జిల్లాలో లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉండటంతో వ్యవసాయ బోర్ల మోటర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో తరచుగా కాలిపోతున్నాయని దీనితో రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి మోటార్లకు మరమ్మత్తులు చేయించుకోవాల్సి వస్తుందని, అదేవిధంగా తెగుళ్ల ప్రభావం మరియు ఎల్ ని నో వాతావరణ పరిస్థితులు కారణంగా దెబ్బతింటున్న సమయంలో పంటలకు అవసరమైన నీటిని అందించేందుకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. నికరంగా 18 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వం ప్రస్తుతము 12 గంటలు ఇస్తామన్న మాటలు నీటి మూటలుగా మారాయని రోజుకు 8 గంటలు కూడా సమయానికి కరెంటు ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఓవర్ లోడు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లివ్వాలని ఫీడర్లలో లో వోల్టేజీ సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం చేయాలనికోరారు. జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే స్పందించేలా ప్రత్యేక అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసి రైతుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం టి జి పి డి సి ఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ ఇ. కందాల సురేష్ కు రైతుల సమస్యలతో వినతి పత్రం అందజేశారు. రైతులతో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి,

జిల్లా కమిటి సభ్యులు ర్యాకల శ్రీశైలం, .బందెల ఎల్లయ్య, పొట్ట శ్రీనివాస్, దేశెట్టి సత్యనారాయణ. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వనం రాజు, రైతు సంఘం నాయకులు వల్దాసు

అంజయ్య, మచ్చ భాస్కర్, సప్పిడి లక్ష్మారెడ్డి, ప్రభాకర్, గాదె వెంకటేష్, కొత్త లక్ష్మయ్య,, దేశెట్టి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మన గ్రామానికి ఎంతో గర్వకారణం

- సర్పంచ్ తారా రాజు నాయక్



**చౌటుప్పల్ సెప్టెంబర్ 18 వార్తా వేదిక సూర్య.:** గత 24 సంవత్సరాలుగా విద్యారంగంలో ఎనలేని సేవలు చేస్తున్న షేక్ హాజీ సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యావపూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గ్రామానికి గర్వకారణమని గ్రామ సర్పంచ్ తారా రాజు నాయక్ తెలిపారు. గత ఐదు సంవత్సరాల క్రితం మూతపడ్డ గ్రామ పాఠశాలను 2025 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా తిరిగి ప్రారంభించి విజయవంతంగా 15 మంది విద్యార్థులతో నడిపిస్తున్న హాజీ ఈ అవార్డుకు పూర్తిగా అర్హులని గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు ఏ ఏ పీ సి చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.

# ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘిస్తున్నా ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయుల ట్రైనింగ్ లో తమ సామాజిక వర్గానికి,తనకు అనుకూలంగా ఉన్న ఉపాధ్యాయ సంఘానికి చెందిన మండలంలోని దత్తప్పగూడెం ప్రధానోపాధ్యాయులు పేరు సూచించి పంపించిన ఎంఈఓ సత్యనారాయణ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యాయులకు అందరితో సమన్వయంగా ఉండవలసిన బాధ్యతగల అధికారి ఏకపక్షంగా వ్యవహరించడం తగదన్నారు.

# పల్లెపాటి ఆంజనేయులు జ్ఞాపకార్థం అన్నదానం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ),సెప్టెంబర్ 18 వార్తా వేదిక సూర్య**



హనుమాన్ వాడలోని జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం నాడు ఘనంగా పూజలు నిర్వహించారు. కీర్తిశేషులు పల్లెపాటి ఆంజనేయులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి రాజమణి, కుమారుడు ప్రకృతి రాజు, శైలజ, కుమార్తెలు చందా ప్రసన్నత, శ్రీనివాస్, ప్రశాంతి దీపక్, మనుమలు, మనుమరాళ్లు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి దొడ్డికాడి నర్సింగ్ రావు, దిడ్డి కాడి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ దిడిగాడి భగత్, శంకర్ యాట కుమార్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు రంగా కృష్ణయ్య, సామాజికవేత్త తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు




**వలిగొండ సెప్టెంబర్ 18 (వార్తా వేదిక సూర్య )**

ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షల కొరకు నిరంతరం పోరాడుతున్న డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు బొడిగే సుదర్శన్, చిలుగూరి సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప,కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం, ఫోరం జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# మాటూరులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

- సీజనల్ వ్యాధుల నివారణకు గడ్డి మందు పిచికారీ
- సర్పంచ్ జన్నె సిద్ధులు ఆధ్వర్యంలో చర్యలు



**మోటకొండూరు, సెప్టెంబర్ 18 (వార్త వేధిక సూర్య):-** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని మాటూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సర్పంచ్ జన్నె సిద్ధులు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కల నివారణకు ప్రత్యేకంగా గడ్డి మందును (కలుపు నివారణ మందు) పిచికారీ చేయించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు, పొదలు విపరీతంగా పెరిగాయి. వీటి ద్వారా దోమలు, హానికరమైన కీటకాలు వృద్ధి చెంది విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉండటంతో ముందుజాగ్రత్త చర్యగా పంచాయతీ సిబ్బందితో ఈ పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్నె సిద్ధులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య రక్షణే తమ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గ్రామస్తులు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల తీవ్ర అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 27న అమ్మ యాది పెండెం ఫౌండేషన్ 14వ వార్షికోత్సవం



**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య):** గుండాల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన అమ్మ యాది పెండెంపౌండేషన్ 14వ వార్షికోత్సవాన్ని ఈనెల 27న ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయుడు పెండెం సత్యనారాయణ,జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడుడాక్టర్ పోరెడ్డి రంగయ్య తెలిపారుశుక్రవారం మోత్కూరులో ఆ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లుగా గుండాల మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు, కవులు, కళాకారులకు అవార్డు ఇస్తూ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అమ్మ యాది ఫౌండేషన్ ద్వారా తోడ్పాటు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. స్థానికంగా ప్రతిభ కనబరిచే వారిని ప్రోత్సహిస్తూ,అమ్మయాది ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, మన పండుగలను కాపాడుకునేందుకు, భావితరాలకు వాటిని అందించేందుకు వాటిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వివిధ రకాలుగా బహుమతులు అందజేస్తున్నారని వివరించారు. ఈ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైట జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి జీవన సాఫల్య పురస్కారం, పాలకుర్తి సోమేశ్వర, లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు డివిఆర్ శర్మకు, సిరిపురం గ్రామానికి చెందిన కవయిత్రి గజం ఉమా సత్యకు,ఆలేరుకు చెందిన జూనియర్ తెలుగు లెక్చరర్ పోరెడ్డి రాజేశ్వరికి, కట్టంగూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పెండెం శ్రీనివాస్ కు ఉత్తమ పురస్కారాలు, ఉత్తమ రైతుగా బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ ముత్యం చిన్న యాదయ్యకు, ఉత్తమ శ్రామిక మహిళగా స్థానిక గవ్వల చంద్రమ్మ కు అమ్మయాది పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమానికి జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీగేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ సభ అధ్యక్షుడిగా, మరో సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ ముఖ్యఅతిథిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు,వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకట్ రెడ్డి హాజరవుతున్నట్లు వివరించారు. కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి అధ్యక్ష ,కార్యదర్శులు బోళ్ల. హన్మంత్,బయ్యని వెంకటేశ్వర్లు కోశాధికారి జి వెంకటేశ్వర్లు పూర్వ అధ్యక్ష కార్యదర్శులు, దేవినేని అరవిందరాయుడు, మర్రి జయశ్రీ, ఆ సంస్థ ప్రతినిధులు తొర్ర ఉప్పలయ్య, దర్శనం వెంకన్న,ఎస్.ఎన్ చారి,తొగటి మనోహర్, సురోజు భాస్కరాచారి ,సజ్జనం, మనోహరాచారి, కూరెళ్ల యాకస్వామి,వెంకన్న, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి



**మోత్కూరు, సెప్టెంబర్ 18 (వార్త వేదిక సూర్య):** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట రాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన త్రిఫ్ట్ ఫండ్ పథకం, గతంలో మూడు సంవత్సరాలుగా ఉన్న దానిని రెండు సంవత్సరాల వరకు తగ్గించిందన్నారు. ప్రతినెల చేనేత కార్మికుడు 1200 రూపాయలు అనుబంధ కార్మికునికి 800 వందలు బ్యాంక్ జమ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వవలసిన 2400 అనుబంధ కార్మికులకు 800 వందలు రెండు నెలలుగా జమ చేసి మూడేళ్లుగా పూర్తిగా విస్మరించదని ఆరోపించారు. చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి కొంతమందికి మాత్రమే జమ చేసి, మరి కొంతమందికి ఇంకా జమ చేయలేదని ఆయన దృష్టికి తెచ్చారు. చేనేత కార్మికులకు వయస్సు నిమిత్తం లేకుండా చేనేత మగ్గంపై పనిచేస్తున్న చేనేత బీమా వర్తింపజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆకాల మృతి చెనేత కార్మికులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్



**ఆలేరు సెప్టెంబర్18 , వార్తా వేదిక సూర్య.**

ఆలేరు మండల పరిధిలోని సారాజిపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ముందుగా, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు,సారాజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు, వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్నామని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు,

# ఉత్తమ అవార్డులు అందుకోవడం అభినందనీయం



**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు ఇండ్ల రాంప్రసాద్, దర్శనం వెంకన్న, కూరెళ్ల యాకస్వామి ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా స్థాయిలో అవార్డులు ప్రజాభారతి మరో ప్రతినిధి ప్రణయ్ రాజ్ వంగరి వికీపీడియాలో పదేళ్లపాటు రోజుకో వ్యాసం రాసి ప్రపంచ రికార్డును సాధించడం అభినందనీయమని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవనంలో అవార్డు గ్రహీతలకు అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మోత్కూరు ప్రాంతం కవులు కళాకారులకు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలకు పేరు తెచ్చిన ప్రాంతమని పేర్కొన్నారు ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులు సైతం ఉత్తమ బోధన చేస్తూ అవార్డులు అందుకోవడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో అమ్మ యాది పెండెం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెండెం సత్యనారాయణ, ప్రజాభారతి అధ్యక్ష, కార్యదర్శులు బోళ్ళ హన్మంత్ బయ్యని వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్ష కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, గుమ్మిడేల్లి వెంకన్న, తొర్ర ఉప్పలయ్య , మర్రి జయశ్రీ ,టి .మనోహరా చారి, జి వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, ముఖ్య సలహాదారు ఎస్ ఎన్ చారి, కవయిత్రి మోత్కూరు సుజాత తదితరులు పాల్గొన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలకు శాలువాలతో సన్మానం చేశారు..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 121 || శనివారం || సెప్టెంబర్, 19, 2026



# యాదాద్రి భువనగిరి

# గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం



**వలిగొండ:సెప్టెంబర్ 18 (వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం నిర్వహించారు.పిల్లలకు గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వి అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో బాలింత తల్లులకు, పిల్లలకు అందించే ఆరోగ్యకరమైన భోజనాన్ని ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక హారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ నవనీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఎన్ఎం వినోద,ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి, వార్డు మెంబర్లు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న గంజి వెంకటేష్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 18 వార్తా వేదిక సూర్య.:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా సేవ సంకల్ప ఉత్సవ్ లలో భాగంగా శుక్రవారం జాతీయ చేనేత సహకార సెల్ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న గంజి వెంకటేష్ ను చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి నాయకులు మరియు సీనియర్ నాయకులు సన్మానించడం జరిగింది. వారి ఇంటి వద్ద 25 దీపాలు వెలిగించి స్వచ్ఛతకు నాంది పలికి వారిని సాల్వాతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు రమణ గోని శంకరయ్య గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ కాసుల వెంకటేశం గౌడ్ అమృతం దశరథ వనం ధనంజయ గోశిక పురుషోత్తం కడారి ఐలయ్య బడుగు కృష్ణ పర్నే శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గోషిక ధనంజయ గోశిక భావన రుషి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన జనగాం సుధారాణి, శ్రీపాల్ రెడ్డి



**ఆలేరు, వార్త సూర్య వేదిక. సెప్టెంబర్ 18:** ఆలేరు మండల పరిధిలోని కొల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా, జాతీయ పతాకాన్ని ఎగరవేసిన, జనగాం సుధారాణి శ్రీ పాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాజుల దశరథ, పంచాయతీ సెక్రెటరీ వానరాశి సాయిలు, వార్డు సభ్యులు, గ్యాదపాక, అరుణ,అచిని బిక్షం, దార సురేష్, లక్ష్మయ్య,గ్రామ పంచాయతీ కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్



**చౌటుప్పల్ సెప్టెంబర్ 18 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ ట్రినిటీ హైస్కూల్లోశుక్రవారం రోజున చౌటుప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాటంరాజు ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు పైబడిన బాలికలందరికీ హెచ్.పి.వి వ్యాక్సిన్ వేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాటంరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువ కిశోర బాలికలకు ఆరోగ్యంగా ఉండుట కొరకు ఉచితంగా అందరికీ వ్యాక్సిన్ వేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కృష్ణారావు మరియు ప్రిన్సిపాల్ మంజుల ఎం ఎల్ హెచ్ పి పి పారిజాత ఏఎన్ఎం సిహెచ్ యాదమ్మ ఆశా వర్కర్లు ఎం అనిత సిహెచ్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆసరా

**- మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ,**

**సర్పంచ్ ఆర్థిక సాయం**



**మోటకొండూర్, సెప్టెంబర్ 18 (వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి శ్యామల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఫౌండేషన్ తరఫున సమకూర్చిన 50 కిలోల బియ్యాన్ని స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లూరి హరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఇదే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ తన వంతుగా మృతురాలి కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లత నాగరాజు, వార్డు సభ్యులు పుల్లె భాస్కర్, మారబోయిన పద్మ పాండు, పేరబోయిన శ్రీకాంత్, సీనియర్ నాయకులు కొల్లూరి ఆంజనేయులు, పేరబోయిన చంద్రయ్య, కొల్లూరి యాదయ్య, కొల్లూరి సంజీవ, నల్లమాస అంజయ్య, కమిటీ సభ్యులు పేరబోయిన శంకర్, కొల్లూరి వరప్రసాద్, యువ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 18:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముందుగా జనగాం జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు, దేశ రాష్ట్ర తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ అమరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం, ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఆవరణ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను బీర్ల ఐలయ్య వీక్షించారు. చరిత్ర ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా కళాకారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు పాలన అందించడంతోపాటు పేదలు రైతులు బడుగు బలహీన వర్గాల ప్రాధాన్యమిస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. తెలుసుకొని ప్రజా పాలనలో కొనసాగుతుందని తెలిపారు.

## వరి,పత్తి పంటల క్షేత్ర స్థాయిలో పరిశీలన



**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని క్లస్టర్ పరిధిలోని అనాజిపురం గ్రామంలో వరి,పత్తి, కంది, ఆముద పంటలను శుక్రవారం శాస్త్రవేత్తలు డి శ్రీలత,కంప సాగర్, రాములమ్మ,స్వాతి లు క్షేత్రస్థాయిలో సందర్శించి. పరిశీలించారు ఈ సందర్భంగా మండలంలో సాగుచేస్తున్న ప్రధాన పంటలైన వరి, పత్తి, కంది,ఆముదం పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం,పంటల పెరుగుదల,పురుగు తెగుళ్ల పరిస్థితిని రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలను క్రమం తప్పకుండా రైతులు పరిశీలించాలని,పురుగు తెగుళ్ల ఉధృతి ఆర్థిక నష్ట పరిమితిని దాటినప్పుడు మాత్రమే అవసరమైన సస్యరక్షణ చర్యలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని రైతులకు సూచించారు.పత్తి పంటలో తామర పురుగు (త్రిప్స్) ఉధృతి ఉన్న ప్రాంతాల్లో పంట పరిస్థితిని బట్టి తగిన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పంట పెరుగుదల, సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వినియోగించాలని రైతులను కోరారు.వరి పంటలో కూడా క్షేత్ర పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి,, పురుగు,తెగుళ్ల ఉధృతిని బట్టి తగిన సస్యరక్షణ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు.

రైతులు శాస్త్రవేత్తల సూచనలను పరిగణంలోకి తీసుకొని,పంటల్లో కనిపించే సమస్యలను వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ క్షేత్ర పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్.సింహ ప్రసాద్,జి.సోమప్ప ,రైతులు బోరెడ్డి రోషిరెడ్డి,ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో రాజీ ప్రసక్తే లేదు

**30వ వార్డు కౌన్సిలర్ ఎండీ. లయిక్ అహ్మద్**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 18, వార్త వేదిక సూర్య** వార్డులో పారిశుద్ధ్య పనుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని 30వ వార్డు పహాడినగర్ కౌన్సిలర్ ఎండీ. లయిక్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఇంటింటి చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ప్రతిరోజూ చెత్త సేకరణ జరిగేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా చెత్త సేకరణ ఆటోలకు అందించాలని సూచించారు. ఆటోలు రాని పక్షంలో తనకు లేదా మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వర్షాకాలంలో విషజ్వరాల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య):** కల్లుగీత పారిశ్రామిక సహకార ఎన్నికలు ఇటీవల జరుగగా శుక్రవారం గీత కార్మిక సంఘం కార్యాలయంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నికల అధికారి,జిల్లా కో-ఆపరేటివ్ నేనే అసిస్టెంట్ విజయకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా మోత్కూరు పట్టణానికి చెందిన మొరిగాల సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బైరు బిక్షం ఉపాధ్యక్షులుగా కొండాపురం గ్రామానికి చెందిన బీసు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఐదేళ్లదాక సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఎన్నికైన సురేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఎలాంటి సమస్యలకు తమ దృష్టికి తీసుక వస్తే పరిష్కరిస్తానన్నారు.తనఎన్నికకు సహకరించిన పాలకవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బుషిగంపల పుష్ప బంధారపు యాదగిరి,బీసు సత్తయ్య,మొరిగాల సత్తమ్మ,బోడిగే శ్రీహరి సూదగాని కిష్టయ్య లు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి సన్మానం. కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికై శుక్రవారం బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గానికి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## 22వ వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు

**- నూతన వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులకు శంకుస్థాపన**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 18 వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో 22వ వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇందిరానగర్ కమ్యూనిటీ హాలులో రూ.2 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులను మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 22వ వార్డులో నూతన వాటర్ ట్యాంక్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులతో ప్రజల నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, వార్డును నీటి సమస్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ రవికుమార్, నాయకులు చల్ల కిషోర్, బుషపక మనీష్, ఇటుకల దేవేందర్, రాకేష్, ఉమామహేష్, చక్రపాణి, యాదగిరి, ప్రమోద్, శ్రీధర్, శివతేజ, వరుణ్, క్రాంతి, సాదిక్తో పాటు వార్డు మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆశీర్వాద దీపోత్సవం



**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య):** సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా భాజపా రాష్ట్ర కమిటీ మేరకు ఆ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వాద దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పట్టణ భాజపా అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పథంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా,మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ, ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, కార్యదర్శి తీగల శ్రీధర్, నాయకులు బద్దం నిశిత, నిలిగొండ మత్స్యగిరి, పురుగుల కృష్ణ, సత్యనారాయణ, వంగాల శ్రీను, లలిత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు



**మోత్కూరు, సెప్టెంబర్ 18 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయుటకు జెసిబి పనులను, నిమజ్జనం చేసే స్థల పాయింట్ వద్ద శుక్రవారం మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య తమ సిబ్బందితో పారిశుద్ధ పనులను చేయించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.





పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**